# సెప్టెంబరు 13 నుంచి 2011 గ్రూప్-1 మెయిన్స్

- అభ్యర్థుల వినతి మేరకు షెడ్యూల్ మార్పు

హైదరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): అభ్యర్థుల వినతి మేరకు 2011 నాటి నోటిఫికేషన్‌కు సంబంధించిన గ్రూప్-1 సర్వీసెస్ మెయిన్స్ రీ ఎగ్జామ్స్ షెడ్యూల్‌లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) మార్పులుచేసింది. సెప్టెంబరు 13 నుంచి 23 వరకు ఈ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ (సెప్టెంబర్ 6 నుంచి 17 వరకు)ను వారం పాటు వాయిదా వేసింది. ఆ షెడ్యూల్‌లోనే స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎస్ఎస్సీ) తో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలు కూడా ఉండటం, గ్రూప్-1 మెయిన్స్ వంటి ముఖ్యమైన పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు సమయం సరిపోదని అభ్యర్థుల నుంచి వినతులు వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏపీపీఎస్సీ ఛైర్మన్ పి. ఉదయ భాస్కర్ గురువారం 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. పరీక్షలు ఆయా తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు జరుగుతాయన్నారు.